# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
29 అక్టోబర్ 2024

## తెలంగాణ ప్రాంతీయం


## ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై ఫోక్సో కేసు నమోదు



**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో వారిని ఉన్నత స్థితికి తీసుకుపోయే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి మైనర్ అమ్మాయి పై అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నామని సత్యనారాయణ పై జమ్మికుంట పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లికి చెందిన ఒక మైనర్ అమ్మాయిని టీచర్ ఉద్యోగం చేస్తున్న నామని సత్యనారాయణ జామకాయ ఇస్తాను రా అని ఇంటి గేటు లోకి తీసుకువెళ్లి ఆమె చేతులను గట్టిగా పట్టుకొని అసభ్యకరంగా ప్రవర్తించే సమయంలో ఆ అమ్మాయి కేకలు వేయడంతో ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించడం జరిగిందని అమ్మాయి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.









# అత్యవసర వైద్యం... అందనంత దూరం

**- మండలానికి అందుబాటులో లేని 108 వాహనం**

**- నియోజక వర్గ వ్యాప్తంగా ఒక వాహనమే దిక్కు**

**- అత్యవసర సమయాల్లో గాల్లో కలుస్తున్న ప్రాణాలు**

వెల్గటూర్,అక్టోబర్28:(నినాదం న్యూస్):పేదల సంజీవనికి పెద్ద తిప్పలు వచ్చింది. అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ఎస్ రాజశేఖర్ రెడ్డి 108 వాహనాలను ప్రవేశపెట్టి, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర వైద్య సేవల కోసం ఉపయోగించుకోవాలని 108 ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా మండల వాసులకు 108 సేవలు అందని ద్రాక్షగానే ఉంటున్నాయి.ధర్మపురి నియోజకవర్గంలోని కలిపి అన్ని మండలాలకు ఒకే ఒక్క 108 వాహనం అందుబాటులో ఉంటుంది. పైగా అందుబాటులో ఉన్న వాహనం కూడా తరచుగా రిపేర్ లు అవుతూ మరమ్మతులకు పోవడం వలన ఉన్న కాస్త వాహనం కూడా ప్రజలకు సేవలందించలేక పోతుంది. ఐదు మండలాలకు ఒకే వాహనం అందుబాటులో ఉంటే వేల సంఖ్యలో ఉన్న ప్రజలకు సేవలు ఎలా అందిస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని కోటిలింగాల పుణ్యక్షేత్రం ప్రముఖ పర్యాటక రంగంగా దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో మండల కేంద్రానికి 108 వాహనం లేకపోవడం శోచనీయం. నిత్యం వందల సంఖ్యలో కోటేశ్వరస్వామిని దర్శించుకోవ డానికి, గోదావరిలో బోటింగ్ సౌకర్యాన్ని ఆహ్లాదించడానికి సుదూర ప్రాంతాలనుండి నిత్యం అనేక కుటుంబాలు వస్తుంటాయి. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆదుకునే అత్యవసర సేవలు అందనంత దూరంలో ఉన్నాయి.మండలంలో గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 108

-మిగతా 2లో



### మార్పు కోసమే

## రాజకీయల్లోకి వచ్చా

**కాగజ్ నగర్ లో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల నెలకొల్పేందుకు కృషి. చేస్తా**

**రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌలిక వసతుల కోసం 50 వేల వితరణ**

**-రెబ్బన , కాగజ్ నగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం న్యూస్ ):** ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే శాసన మండలికి పోటీ చేస్తున్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపిస్తే శాసన మండలిలో గ్రాడ్యుయేట్ల గొంతుక నై వారి సమస్యలను పరిష్కారం చేస్తానని ఎమ్మె ల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మ న్ డా వి. నరేందర్ రెడ్డి పే ర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమం లో భాగంగా పలు విద్య సంస్థలలో పని చేస్తున్న టీచర్లకు, పట్టభద్రులతో సమావేశమై రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు అనంతరం నిర్వహించిన పాత్రికేయులఆయన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దలసభ అయిన శాసనమండలి లో మేధావి వర్గం విద్యావంతులు ఉంటే సమాజానికి మేలు జరుగుతుందని ప్రజాసామ్య వ్యవస్థలో కీలకమైన ప్రజలకు ఉపయోగపడే బిల్లులను ఆమోదించడం తో పాటు ఉపయోగం లేని బిల్లులను తిరస్కరించే అధికారం శాసన మండలికే ఉందని ప్రజాస్వామ్యంలో వారి పాత్ర కీలకమని -మిగతా 2లో



### ప్రభుత్వ ఉద్యోగం సాధించిన

## ప్రైవేట్ టీచర్లకు ఘనంగా సన్మానం

**-టిపిటిఎల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రామ్ రెడ్డి**

**-టిపిటిఎల్ ఇంచార్జ్ గా దోమకుంట్ల స్వర్ణలత**

**జమ్మికుంట, అక్టోబర్ 28, (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో జమ్మికుంట లోని పలు ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన టిపిటిఎల్ మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి, -మిగతా 2లో

## అయ్యా కలెక్టర్ గారు మా వడ్లు ఎప్పుడు కొంటారు

**-ఐకెపి కేంద్రాలు ప్రారంభం కాక రైతుల అవస్థలు**

**-వర్షం పడితే చేతికొచ్చిన పంట నీటి పాలే**

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రైతుల ఎదురుచూపులు**

**వడ్లు తీసుకోవడానికి మేము సిద్ధం కానీ మాకు రైస్ మిల్లులు కేటాయించని ప్రభుత్వం**

**జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్**



**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలో ఇప్పటివరకు ఐకెపి కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వేసిన వరి పంట చేతికి వచ్చి అమ్ముకుందామన్న రైతులకు నిరాశ ఎదురవుతుంది. ఒకవైపు వర్షాలు పడతాయి అన్న ఆందోళన మరోవైపు వడ్లను కొనలేని స్థితిలో ప్రభుత్వం ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో రైతులు తమ పండించిన వరి పంటను ఆర బోసుకొని వడ్ల అమ్ము కుందామని ఎదురు చూస్తున్నారు. జమ్మికుంట మండలంలో కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా దాదాపుగా ఐకెపి కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చాలామంది రైతులు నేరుగా రైస్ మిల్లులకు తక్కువ ధరకు వడ్లను అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో చేతికొచ్చిన పంటను ఎక్కడ దాచాలో తెలియక గిట్టుబాటు ధర రాకున్నా -మిగతా 2లో

# అత్యవసర వైద్యం.. అందనంత దూరం

సేవలకు ఫోన్ చేసినా కూడా రాలేని సందర్భాలు కోకొల్లలు.గత్యంతరం లేక క్షతగాత్రులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి పెద్ద ఆస్పత్రులకు వెళ్లేవారు.గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలలో అత్యవసర సేవలు అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి.గతంలో మండల కేంద్రంలో రాత్రి సమయంలో ఆగివున్న లారీని ఒక ద్విచక్ర వాహనదారుడు వెనుక నుండి ఢీ కొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానిక ప్రజలు 108 కి కాల్ చేస్తే, సదరు సిబ్బంది వాహనం అందుబాటులో లేదని ప్రైవేటు వాహనాన్ని ఆశ్రయించాలని గంటన్నర తర్వాత తిరిగి కాల్ చేస్తే చెప్పడం కొసమెరుపు. చేసేదేమీ లేక ప్రైవేటు వాహనంలో బాధితుడిని పట్టణ ఆసుపత్రికి తరలించారు.ఒకవేళ బాధితుడికి అత్యవసర సేవలు సరైన సమయంలో అందక.. ప్రాణాలు కోల్పోయి ఉంటే దానికి బాధ్యులెవరు? ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి మండల కేంద్రంలో 108వాహనం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**వాహన సదుపాయం కల్పించాలి**

మండలంలో 108 వాహనం లేక అత్యవసర సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నాం. అవసరమైనప్పుడు ప్రైవేటు వాహనాలలో తీసుకువెళ్లిన అందులో సరైన సౌకర్యాలు లేక పోవడంతో ప్రాణ నష్టం సంభవిస్తుంది. సకాలంలో వైద్య సేవలు అందాలంటే, అత్యవసర ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండే 108 వాహనమే సరైన ప్రత్యామ్నాయం. ప్రజల అవసరాలను గుర్తించి మండలానికి ఒక 108 వాహనాన్ని అందుబాటులో ఉండేలా ప్రజా ప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని కోరుకుంటున్నాం.

**-బండమీది లచ్చయ్య వెల్గటూర్**

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ప్రైవేట్ టీచర్లకు ఘనంగా సన్మానం

**మొదటి పేజీ తరువాయి....** తాటిపాముల వేణు గోపాల్ లను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టిపిటిఎల్ఏ లో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ లు తనకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ప్రైవేట్ ఉద్యోగులుగా పని పనిచేస్తున్నామని చింతించకుండా కష్టపడి రాబోయే ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో చుక్క భాస్కర్,జగన్,విజయ్,రహమాన్, అంజిబాబు,రాజేందర్, శ్రీనివాస్,రాజశేఖర్, కిషన్,వంశీ,మహేష్, స్వర్ణలత, పద్మ, సంగీత,శారదా ప్రైవేటు లెక్చరర్లు టీచర్లు పాల్గొన్నారు.

**టి పి టి ఎల్ బాధ్యతలు స్వర్ణలత కు అప్పగింత.**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడిగా రామ్ రెడ్డి రాజీనామా చేయడంతో ఉపాధ్యక్షురాలు గా పనిచేస్తున్న దోమకుట్ల స్వర్ణలత కు ఆ బాధ్యతలు అప్పగించినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను ప్రైవేట్ ఉపాధ్యాయుల సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారందరికీ ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# మార్పు కోసమే రాజకీయల్లోకి వచ్చా

**మొదటి పేజీ తరువాయి....** ప్రస్తుత వ్యవస్థలో మార్పు కోసమే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అన్నారు.వెనుకబడ్డ ఆసిఫాబాద్ జిల్లా పై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని త్వరలో పాలిటెక్నిక్ , ఐటిఐ కళాశాలలో నెలకొల్పి విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్య లన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అన్ని సర్వేలు గెలుపు తనదేనని చెబుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు పిలుపుమేరకు వారిని కలుసుకున్నానని, బహుశా కాంగ్రెస్ టికెట్ పై బరిలో ఉండోచ్చని నరేందర్ రెడ్డి తెలిపారు.

# అయ్యా కలెక్టర్ గారు మా వడ్లు ఎప్పుడు కొంటారు

**మొదటి పేజీ తరువాయి....** పంట నష్టం జరగకూడదని కొంతమంది రైతులు నేరుగా రైస్ మిల్లులకు తమ వడ్లను అమ్ముకుంటున్నారు. సోమవారం ఈ విషయంపై జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపదను వివరణ కోరగా, వడ్లను కొనుగోలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని కానీ కొన్న వడ్లను ఏ మిల్లుకు పంపాలో మాకు ప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం లేదని మాకు మిల్లులు కేటాయిస్తే వడ్లు కొనుగోలు చేసి ఆ మిల్లులకు తరలిస్తామని అందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మిల్లులు కేటాయించకపోవడంతో వడ్లను కొనుగోలు చేయలేకపోతున్నామని ఒకవేళ కొనుగోలు చేస్తే రైతులు తమ బాధ్యత తీరిందని ఆ వడ్లను మాకు అప్పగించి వెళితే అనుకోకుండా పడుతున్న వర్షాలతో నష్టం జరిగితే ఆ నష్టాన్ని ఎవరు భరించాలి అన్నది పెద్ద సమస్యగా మారిందని ఆయన తెలిపారు. దీపావళి పండుగ లోపు ఐకెపి కేంద్రాలు ప్రారంభం కావచ్చు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకైతే మేము పలు సూచనలు చేశామని వర్షాలు పడితే టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎలాంటి పంట నష్టం జరగకుండా చూసుకోవాలని రైతులతో మాట్లాడుతూ వారికి తెలిపారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతులకు సరైన సమయంలో ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారికి అండగా మేము నిల బడతామని ఆయన తెలిపారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

**కాప్రా అక్టోబర్ 28( నినాదం న్యూస్ ):**

జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు, డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి అని సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ మూడవ మహాసభ డిమాండ్ చేసింది. కాప్రా సర్కిల్ చర్లపల్లి లోని వివేకానంద నగర్ కాలనీలో కామ్రేడ్ .సీతారాం ఏచూరి నగర్ లో సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ మూడవ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు కామ్రేడ్ జి. యాదగిరి రావు జండా ఆవిష్కరణచేశారు. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన తర్వాత ప్రారంభ సభ లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగరావు , ముగింపు సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య



పాల్గొని ప్రసంగించారు. తర్వాత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పార్టీ కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టడం జరిగింది. కార్యదర్శి నివేదికపై మహాసభకు హాజరైన ప్రతినిధులు కూలంకశంగా చర్చించి పార్టీ అభివృద్ధి, విస్తరణ, పునాది కొరకు నిరంతరం సూచనలు చేశారు.ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించాలని, అదేవిధంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంతరం పార్టీ పోరాటం చేయాలని ఆ విధంగా కార్మిక సమస్యలపై, నివాస ప్రాంత సమస్యలపై విద్యార్థి,యువత మహిళ సమస్యలపై, సాంస్కృతిక, సేవా రంగంలో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేయాలని తద్వారా పార్టీ విస్తరణ చెందుతుందని ప్రతినిధులు తెలియజేశారు. మహాసభలో ఆరు సమస్యల పైన తీర్మానాలను మహాసభ ఆమోదించింది. 1. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి- కార్మిక చట్టాలు అమలుచేయాలని తీర్మానం

2. మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను అరికట్టటకు చట్టరీత్యా సమగ్రమైన చర్యలు తీసుకోవాలి.

3. మాదకద్రవ్యాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలి.

4. చర్లపల్లి రైల్వే స్టేషన్ విస్తరిస్తున్నందున ఐదు ఫేస్ లను కలుపుతూ కార్మికులకు బస్సు సౌకర్యం కల్పించాలి.

5.మెట్రో రైలు సౌకర్యము హబ్సిగూడ,నాచారం, చర్లపల్లి, ఈసీఐఎల్ నుండి జూబ్లీ స్టేషన్ వరకు పొడిగించాలి.

6. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి.

ఈ ఆరు తీర్మానాలను మహాసభ ప్రతినిధి వర్గం ఆమోదించి ప్రజా పోరాటాల నిర్మించాలని పిలుపునిచ్చారు.

అనంతరం సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ నూతన కమిటీని 13 మందితో ఎన్నుకోవడం జరిగింది.

# దాతల సహకారం అభినందనీయం





చేవెళ్ల అక్టోబర్28 (నినాదం న్యూస్):-

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు.సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని గల నాగర్ గూడ గ్రామంలో ప్రభుత్వ బడికి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ గూడ గ్రామ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కలర్ యూనిఫామ్ బెల్టు షూస్ టై ఐడి కార్డు పెన్ను లు అందించడం అభినందనీయమని,పాఠశాలకు పూర్తిగా రంగులు చేయించడం చాలా సంతోషకరమన్నారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని గొప్పవారు కావాలని సూచించారు.ఈ సందర్భంగా లిమాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ:ు గ్రామ అభివృద్ధిలో తామంతా ముందుంటామని, గ్రామ అభివృద్ధికి గానీ ప్రభుత్వ బడికి ఎలాంటి సౌకర్యమైన కావాలన్నా అందిస్తామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి సూచించారు.ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించడం పట్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ మెరుగుపడిందని విద్యార్థుల్లో పరిశుభ్రత సమయపాలన మెరుగైందని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు అన్నారు. అనంతరం దాతలకు గ్రామ ప్రజలకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి ఎల్ లైన్ నరసింహులు ఉపాధ్యాయురాలు కవిత నాగార్గుడా ఆప్షన్ మెంబెర్ పెంటయ్య మాజీ ఉప సర్పంచ్ బేగరి శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి అజీమ్, వెంకటేష్ కృష్ణ జంగయ్య బీరప్ప మల్లేష్ రాఘవేందర్ ముక్తార్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వంతెనలు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి



**ఆసిఫాబాద్ అక్టోబర్ 28 (నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కోమటిగుడా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త దుబ్బాగూడ గ్రామం వెళ్లాలంటే రెండు వాగులు దాటి గ్రామంకు చేరుకోవాల్సి ఉంటుందని , వాగులపై వంతెనలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వాగుల పై నిర్మించాలని సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో రజస్వ మండల అధికారికి వినతిపత్రాన్నిఅందచేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో వ్యవసాయదార కుటుంబాలు నివసిస్తున్నరని ప్రతి రోజు పనుల నిమిత్తం మండల,జిల్లాకేంద్రనికి రావాల్సి వస్తుందని తెలిపారు . విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు. వెళ్తారని వర్షాకాలం నాలుగు నెలలు విస్తృతంగా ప్రవహించే వాగులను దాటలేక ఇంటి వద్దనే ఉంటున్నారని తెలిపారు ఇలా అయితే తమ పిల్లల భవిష్యత్ ఏమిటని ఆవేదన వ్యక్తం చేసారు. వర్షకాలంలో వృద్ధులు గర్భిణీలు వ్యాధిగ్రస్తుల పరిస్థితి అగమ్యగోచరం అని అన్నారు. గతంలో రాజకీయ నాయకులకు,పలుమార్లు మండల,జిల్లా స్థాయి అధికారులకి విన్నవించిన ఫలితం శూన్యం అని తెలిపారు. ఇప్పటికైన అదికారులు స్పందించి వంతెనలు నిర్మాణలు చేపట్టాలన్నారు. దుర్గం జీవన్ నగోషె సోమయ్య విక్టు భీంరావ్ పోసేట్టి తిరుపతి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల పేరుతో కెటిఆర్ ఇంటిపై సోదాలు దుర్మార్గం




**బెల్లంపల్లి అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇంటిపై సోదాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా దాడి చేయించడం దుర్మార్గం అని బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు కెటిఆర్ ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కెటిఆర్ పై దాడులు చేస్తు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక డైవర్ట్ పాలిటిక్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని అన్నారు. వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడం కుట్రపూరితమని,ఎక్కడ ఏదో జరిగితే అది కెటిఆర్ కు ఏం సంబంధమని అన్నారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయని,రేవంత్ సోదరుల ఇళ్ళపై పోలీసులకు ఇలాగే చేసే ధైర్యం ఉందా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే మీరు ఈ విధంగా ప్రవర్తించడం వ్యవస్థ కు మంచిది కాదన్నారు. కాంగ్రెస్,బిజెపి కలిసి ఆడుతున్న నాటకమని,పై నుండి మోడీ,అదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. చిల్లర దాడులు మమ్మల్ని బయపెట్టలేవని,మాకు అరెస్టులు కొత్తేమీ కాదని ఎఫ్ఐఆర్,సర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని,ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని,ప్రతిపక్ష నేతగా ప్రజల్లో కెటిఆర్ కు వస్తున్న ఆదరణ తట్టుకోలేకనే ఈ దాడులని,ప్రజా గొంతుకైన కెటిఆర్ కు సమాధానం చెప్పలేక చిల్లర ఈ వేషాలని,పొంగులేటి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటుపోయిందని గుర్తు చేశారు. మంత్రుల ఇళ్ళల్లో సోదా చేస్తే మీరు అనుకున్నవి అన్నీ దొరుకుతాయని,ఎన్ని కుట్రలు చేసినా మా ప్రజా పోరాటం ఆగదని,ప్రజలే కెటిఆర్ ను రక్షించుకుంటారని, సెక్యూరిటీ లేకుండా వస్తే కెటిఆర్,రేవంత్ చరిష్మా తెలుస్తుందని,తెలంగాణలో గృహప్రవేశానికి దావత్‌లు జరగడం సర్వ సాధారణమని,మంత్రులే పట్టపగలు తాగి తిరుగుతున్నారని వారికి పరీక్షలు చేస్తారా అని ప్రశ్నించారు. లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూడడం దుర్మార్గమైన చర్య అని,మీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా కెటిఆర్ ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్,రోషన్,ప్రసాద్,కిరణ్,సంతోష్, రాజుకుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన

## మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం మహిళా నాయకులు



**సుల్తానాబాద్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ,అభివృద్ధి ప్రదాత మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ ని ప్రభు త్వం ఇటీవల పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించినందుకుగాను సర్వాయి పాప న్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం మహిళా వి భాగం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారదా గౌడ్ ,జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ప్రజా మన్ననల తో అణచివేతలకు సైతం వెరవకుండా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తున్న రేణుకా ఎల్ల మ్మ మానస పుత్రుడు,సర్వాయి పాపన్న కలల ప్ర తీక అన్నయ్య గౌడ్ కి గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియమానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు విజయరామణారావు కి,జిల్లా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమతా గౌడ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షురాలు వడ్లకొం డ హారిక గౌడ్, కమాన్పూర్ మండల అధ్యక్షురాలు పడాల మేఘన గౌడ్, కమాన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం లతా గౌడ్, ధర్మారం మండల అ ధ్యక్షురాలు పూదరి రాధ గౌడ్ సింధు గౌడ్,మహిళా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం

**-వార్డు ప్రజల ఆశయం నెరవేరుస్తున్న 19వ వార్డ్ కౌన్సిలర్**

**-నిత్యం అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్న బెక్కం అంజమ్మ, ప్రశాంత్**



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 28 (నినాదం):** మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ బెక్కం అంజమ్మ,ప్రశాంత్ గత మూడు రోజుల క్రితం బండారి కుంటలోని వినాయక షెడ్ పహారి గోడ నిర్మాణ పనుల కొరకై రూ,2 రెండు లక్షల విరాళంతో శంకుస్థాపన చేశారు. పహారి గోడ పనులను వేగవంతంగా కొనసాగించాలన్న సంకల్పంతో సోమవారం నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. బండారుకుంట వార్డు ప్రజల చిరకాల స్వప్నం తొందర్లో నెరవేరబోతుందని వార్డు ప్రజలు అనుకుంటున్నారు. ఈ సందర్భంగా బెక్కం అంజమ్మ,ప్రశాంత్ మాట్లాడుతూ,బండారి కుంట మహిళ సోదరీమణులు దసరా పండగకు బతుకమ్మలు ఆడుకోవడానికి సౌకర్యార్థంగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని పారి గోడలు నిర్మిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి బాలయ్య,వడ్డేపల్లి రాజు, బొంకూరి కవిత,సంపత్ వరలక్ష్మి,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల అస్వస్థత పై డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆరా



**మంథని అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత పై సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న కారణాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాల ప్రాగణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ ను కాల్చవద్దని సెప్టిక్ ట్యాంకు వద్ద లీకేజ్ అయి మురుగు నీరు దుర్వాసన వెదజల్లడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని దీనిని వెంటనే శుభ్రం చేయాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. అస్వస్థతకు గురైన పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నారని తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనానికి ఉపయోగించే బియ్యం, తదితర వంట సామాగ్రిలోని పలు నమూనాలను సేకరించారు. ఈ సంఘటన పై పూర్తి విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్, ఎంపీడీఓ సురేష్, ఎంపీఓ కిరణ్, గ్రామ సెక్రెటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు ప్రకటించాలి



**మంథని టౌన్, అక్టోబర్ 28( నినాదం న్యూస్):** పెండింగ్ డియర్ ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మంథని మండల శాఖ అధ్యక్షుడు ఆలె రవీందర్ కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మంథని డిప్యూటీ తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఐదు డీఏలు పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక డీఏ మాత్రమే ప్రకటించడం అన్యాయమన్నారు. వేతనాలపై ఆధారపడి జీవించే న్యాయంగా రావాల్సిన డీఏ ల కోసం కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిగతా పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలన్నారు. నివేదిక తెప్పించుకొని తెలంగాణ లో రెండో పీఆర్సీ ని 50 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. తపస్ జిల్లా నాయకులు బోనాల రవీందర్, మండల నాయకులు అవధానుల రాజేందర్, ఈదులపల్లి నందు కుమార్ లు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

**-పట్టభద్రులు ఆదరించి గెలిపిస్తే ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపైన మండలిలో గళం విప్పుతాను**
**-ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాను**
**-సర్దార్ రవీందర్ సింగ్ మాజీ మేయర్ మాజీ సివిల్ సప్లై చైర్మన్**



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం న్యూస్):**
కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ పట్టభద్రుల మద్దతును సర్దార్ రవీందర్ సింగ్ కోరడం జరిగింది. సర్కస్ గ్రౌండ్ వాకర్స్ పూర్తి మద్దతును వారికి ఇవ్వడం జరిగింది.వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలుపాలని వారు సర్కస్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ,తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే పట్టభద్రులకు, నిరుద్యోగులకు అండగా ఉంటానని వారికి ఉన్న సమస్యలను పరిష్కారానికి మండలిలో ప్రశ్నించే గొంతుకగా పోరాడుతాను కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను.గతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఎర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు తియ్యడం రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదాని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీ కాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పోరేటర్ గా, మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజలకోసమే పని చేశాను నేను నిత్యం మీ కండ్లముందు కదలడేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.

# గొర్రెల పెంపకం దారుల ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా జరిపించాలి



**కరీంనగర్ అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘాలను చిన్న చూపు చూస్తున్నాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా మాజీ డైరెక్టర్ కడారి అయిలన్న కురుమ ప్రజా వాణిలో ప్రభుత్వానికి విన్నవించడం జరిగినది ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎన్నికల (వలె) మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా ఒకే సారీ జరిపించాలని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో విన్నవించడం జరిగినది వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షుల రాష్ట్ర చైర్మన్ ఎన్నికల నిర్వహించడం జరుగుతున్నది కానీ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు ఏక కాలంలో ఒకేసారి జరపకుండా సంవత్సరాల పొడవున ఎన్నికలు జరపడం వలన చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. నేటి యువకులైన గొర్రెల పెంపకం దారులు వృత్తికి దూరమగుచున్నారు. కావున గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు గ్రామం సంఘం, జిల్లా యూనియన్, రాష్ట్ర ఫెడరేషన్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి తేదీలను ప్రకటించి ఆయా తేదీలలో ముగించినచో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకుల మధ్యలో అధికారుల మధ్య సమన్వయము ఏర్పడి, గొర్రెల పెంపకం దారుల సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కునే అవకాశము ఉంటుందని అన్నారు.

# నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్‌కు కృషి చేస్తా...



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం న్యూస్ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి, రుద్రంగి మండలాలలోని అన్ని గ్రామాలు , పట్టణములు తదితర ప్రాంతాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పర్యటించారు.ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ, కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది.అది పని చేస్తుంది అని అనుకుంటున్నారు.గతంలో ఉన్న ఓటు కూడా ఇప్పుడు రద్దయి ఉంటుందనే విషయం, అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని వివరించారు.కాబట్టి అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100కి పైగా ప్రైవేట్ పాఠశాలలున్నాయి, ప్రతి గల్లీలో ఉన్నటువంటి పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి. అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు.మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపించినట్లయితే,జాబ్ కార్డు కానీ, టీజీపీస్సీ దగ్గర గొడవగాని ఇట్లాంటి అన్ని విషయాల పట్లఅవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఉద్యోగులు రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు ముఖ్యంగా ఉద్యోగస్తులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటు న్నాయి. విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. యాజమాన్యాలకు, విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్స్ అందేలా కృషి చేస్తాననిహామీ ఇచ్చారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య..



**మంథని అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
మంథని మండలం నాగరం గ్రామానికి చెందిన బోడిగ శంకరయ్య (58) బోడిగ పద్మ (55) ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం గత కొద్దిరోజులు గా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కూతురు సౌజన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాల్యవివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాం



**చేవెళ్ల అక్టోబర్ 28(నినాదం న్యూస్):**
బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అశ్రీత స్వచ్ఛంద సంస్థ రంగారెడ్డి జిల్లా అశ్రీత స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పర్వతాలు, అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామంలో ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో, మాధవ రెడ్డి అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖ వారి సౌజన్యంతో బాల్యవివాహాల రహిత భారత్ గ్రామస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూర్ గ్రామ సర్పంచి శ్రీమతి విజయ లక్ష్మి నరసింహులు, పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం ఏర్పడి 18 సంవత్సరాలు అవుతున్న నేటికి బాల్యవివాహాలు జరగడం దురదృష్టకరమని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయుటకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలతో జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ జరగబోయే బాల్యవివాహాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ లైన్ సర్వీస్ కు సమాచారం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గ్రామ సంక్షేమ అధికారిని శకుంతల మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలల లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా నాలుగు అంశాల మీద పనిచేయుటకు ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడాన్నీ స్వాగతిస్తున్నామని, స్వచ్ఛంద సంస్థలు అధికారులు సమన్వయంతో పని చేద్దామని అన్నారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలు పనిలో ఉన్నట్లయితే అది మీ దృష్టికి వస్తే కార్మిక శాఖకు లేదా హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనులలో ఉన్నట్లయితే 1098 దృష్టికి తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అనంత రాము గారు శ్రీను గారు, నరసింహ గారు అంగన్వాడీ టీచర్లు ఆశ్రీత సంస్థ సభ్యులు ఉమామహేశ్వరి , రాధిక దశరథ మరియు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన పలు కుల సంఘాలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కుల సంఘాలు, కాలనీల సంక్షేమ సంఘాలు ప్రతినిదులు, నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద ర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన ప్రత్రికలు అందజేశారు.

# నిరుపేదల స్థలాన్ని కబ్జా చేసిన ప్రభుత్వ ఉద్యోగి

- నిరుపేదల స్థలాన్ని కబ్జా చేసిన ప్రభుత్వ ఉద్యోగి
- డబ్బు, రాజకీయ అధికార అండదండలతో ప్రభుత్వ భూమిపై కన్ను
- మా స్థలాన్ని కాపాడి మాకు న్యాయం చేయండి
- మీడియాతో బాధితురాలి మొర



**జమ్మికుంట అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వార్టర్స్ ముందున్న సర్వే నెంబర్ 467/14 లో 19 89 లో నాటి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సుమారు 15 మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన స్వర్గీయ రావుల సుశీల లకు ఫ్లాట్ నెంబర్ 15 లో 33 ఐ 40 విస్తీర్ణం గల స్థలాన్ని కెటాయించడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన నివేశన స్థల పట్టా ఆధారంగా 1990 లో నాటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారికంగా అనుమతి తీసుకొని 60 రూపాయల చలానా కూడా తీసుకొని తాత్కాలిక ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్న తరుణంలో తాత్కాలికంగా వేసుకున్న గుడిసె శిథిలావస్థకు చేరుకొని కూలిపోగా తమ కేటాయించిన స్థలం పై సమీపంలో ఉంటున్నటువంటి గొట్టే హర్షవర్ధన్ కన్నేసి అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని, విషయం తెలుసుకున్న కీర్తి శేషులు రావుల సుశీల కుమారుడు యగు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తన కుమారుడు భార్య వెళ్లి అడ్డుకొనగా ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ కులం పేరుతో దూషించారని తన అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చారని పట్టాదారు రావుల సుశీల కుటుంబంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేయగా, అప్పుడున్న పోలీస్ అధికారులు విచారణ జరిపి తప్పుడు కేసు కింద అట్టి కేసును కొట్టి వేయడం జరిగిందని తెలిపారు. నాటి నుండి తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న గొట్టే హర్షవర్ధన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండా సర్వే నెంబర్ వేయకుండా ఇంటి నెంబర్ తీసుకొని తప్పుడు పత్రాల ఆధారంగా బిజిగిరి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి యగు సర్దన ఎల్లమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపించారు. నాటి నుండి నేటి వరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం,జమ్మికుంట పోలీస్ స్టేషన్, చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సుమారు 15 మంది నిరుపేదలకు 1989 సం.లో నివేశన స్థలాలు జారీ చేయగా అట్టి భూమిని అక్రమార్కులు అధికారుల రాజకీయ అండ దండలతో కబ్జాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# భూ కబ్జా దారుడికి మద్దతు తెలుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసిన బాధితుడు కాటిపల్లి రాజు




**జమ్మికుంట, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన కాటిపల్లి రాజు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన తల్లిదం డ్రులు 20 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన ఆరు గంటల భూమిని స్థానిక అధి కారుల మద్దతుతో ఒక వ్యక్తి కబ్జా చేయాలని చూస్తున్నాడని, ఇట్టి విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కాటిపెల్లి రాజు తెలిపారు. బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం. జమ్మికుంట మున్సిపల్ పరిధి ధర్మారం శివారులోని సర్వే నెంబర్ 465/బి/4 లో 20 ఏళ్ల క్రితం తన తల్లిదండ్రులులైన కాటిపెల్లి లక్ష్మి, శంకరయ్య వొడ్డెపల్లి బుచ్చిరాజ లింగంకు చెందిన 0-06 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. అప్పటి నుండి సదరు భూమి తమ ఆధీనంలోనే ఉందన్నారు. ఆరు నెలల క్రితం నుంచి అట్టి భూమితో ఎలాంటి సంబంధం లేని ఏనుగు జయపాల్ రెడ్డి అనే వ్యక్తి తనకున్న అర్థబలం, అంగబలం ఉపయోగించి నాకు సంబందించిన 0-06 గంటల భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తుండడంతో తాను ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జయపాల్ రెడ్డి మాత్రంతన కున్న పలుకుబడిని ఉపయోగించి స్థానిక అధికారుల అండ దండలతో సర్వే నెం: 464 లో 0- 04 గుంటల భూమి తనకు ఉందంటూ అక్రమంగా సర్వే నెంబర్ 465/బి/4లోని తనకు చెందిన ఆరుగుంటల భూమిని కబ్జా చేయాలని చూస్తూ తనపై తప్పుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నా భూమిని నేను ట్రాక్టర్ తో చదును చేసుకుంటుండగా స్థానిక టౌన్ సి.ఐ సహకారంతో నా మీద తప్పుడుకేసులు పెట్టడమే కాకుండా ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి ట్రాక్టర్ను రెండు రోజులు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచినట్లు చెప్పారు. జమ్మికుంట తహశీల్దార్ సైతం సదరు భూమికి సంబంధించిన పత్రాలను పూర్తి స్థాయిలో పరిశీలించకుండా డానే నా వద్ద ఉన్న పత్రాలు సరియైనవి కాదంటూ, నాపై డిటి సంతకం ఫోర్జరీ చేసినాడని తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తహశీల్దార్ చేసిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా నా భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులకు అను కూలంగా స్థానిక సీఐ ఉన్నతాధికారులకు నివేదిక పంపించడముతో నేను నాకు జరిగిన అన్యాయముపై నా వద్ద ఉన్న ఆధారలతో జిల్లా కలెక్టర్, జిల్లా సీపీని కలిసి వాస్తవాలను వివరించినట్లు చెప్పారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. సదరు భూమి నాది కాదని తేలితే అధికారులు నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా సహకరి స్తానని అన్నారు. వీరితో తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

# చెంచులక్ష్మి కూచిపూడి నిత్యోత్సవం



**అల్వాల్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** నృత్య మయూరి కాలానికేతన్ కూచిపూడి నృత్యోత్సవం అల్వాల్ డివిజన్ వేణుగోపాల్ నగర్ కాలనీలో జరిగింది. ముఖ్యఅతిథిలుగా తెలంగాణ గవర్నమెంట్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. సరస్వతి దేవి ఉపాసకులు మంగళగిరి నరసింహమూర్తి ,గురు నీరజాదేవి ,డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు, జి రవీందర్, డిప్యూటీ డైరెక్టర్ రఘునందన్ కూడా పాల్గొన్నారు. గురు జయంతి నారాయణ ఆధ్వర్యంలో చెంచులక్ష్మి కూచిపూడి బాలేట్ ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కూచిపూడి గ్రామంలో పుట్టిన కూచిపూడి నాట్యము మనోవికాసమునకు తోడ్పాటు అవుతుందని భారతీయ సంప్రదాయాలను ముందు తరాల వారికి ఆదర్శ ప్రాయంగ కొనసాగుతుందని వక్తలు అభిప్రాయం చేశారు.



# భారతీయ జనతా పార్టీలో చేరాలి ధర్మపాలనను ముందుకు కొనసాగించాలి

- ధార్మిక సెల్ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ విభాగం ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి ఆలంపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, 100 మంది సభ్యత్వ పూర్తి చేసిన సభ్యులకు వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, తెలంగాణ భాజపా ధార్మిక సెల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ సూర్యప్రకాశ్ అన్నవుజ్జులు, మరియు రాష్ట్ర సహాయ కన్వీనర్ నిరంజన్ దేశాయి, జిల్లా బిజెపి ధార్మిక విభాగం వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, జాయింట్ కన్వీనర్ మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వికారాబాద్ టౌన్ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు ప్యాట శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, మర్పల్లి మండల్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, మైపాల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## శాంతిభద్రతలకు విఘాతం

# కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- సరైన పత్రాలు లేకుంటే వాహనాలు జప్తు చేస్తాం
- సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో చెన్నాపురంలో వాహనాల తనిఖీలు



**జవహర్ నగర్, అక్టోబర్ 28( నినాదం న్యూస్) :** వాహనదారులు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే జప్తు చేస్తామని, శాంతిభద్రత లలో రాజీపడేదే లేదని జవహర్ నగర్ ఎస్ హెచ్ వో సైదయ్య హెచ్చరిం చారు. జవహర్ నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చౌరస్తాలో ఎస్ హెచ్ వో సైదయ్య ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపరాదనీ, ద్విచక్రవాహనాలపై ముగ్గురు ప్రయాణం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామునాయక్, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**అల్వాల్, అక్టోబర్ 28(నినాదం న్యూస్) :** శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్ అధ్యక్షులు శ్రీ బి నాగేశ్వరరావు కాలనీ కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేసినట్లు కాలిని అధ్యక్షుడు బి నాగేశ్వరరావు విలేకరులతో తెలిపారు. కాలనీ లో రోడ్ల సిసి రోడ్డు లుడ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఆయన కోరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశానుసారం జలమండలి అధికారికి తేది 12-10-2024 ఖైతరాబాద్ మంజూరి కొరకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. డ్రింకింగ్ తాగునీట వాటర్ పైపు లైన్ కొంతవరకు వేసి వదిలేయడం జరిగిందని అది పూర్తి చేయాలని పూర్తిగా వేయించ గలరని కోరారు. కాలనీ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, నారాయణ, జైపాల్ రెడ్డి, రవి, శివశారణప్ప, లింగారెడ్డి, సీతారామయ్య, సిద్దిరాంరెడ్డి లు పాల్గొన్నారు. అధ్యక్షులు బి నాగేశ్వరరావు తెలియ జేసిరి.

# నేడు మండలంలో ప్రజా వేదిక

- హాజరుకానున్న డీఆర్డీవో



**భీమదేవరపల్లి అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గత ఆర్థిక సంవత్సరంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై 14వ సామాజిక తనిఖీ, ప్రజా వేదిక నిర్వహించనున్నారు. ఈ నెల19 నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామాలు వారిగా సామాజిక తనిఖీలు చేపట్టి గ్రామ సభలు నిర్వహించారు. కాగా నేడు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ నాగ పద్మజ , అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలని భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం కోరారు.

## రాజీవ్ గృహ కల్పవాసులు ఆర్టీసీ బస్ సేవలను
# బస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** రాజీవ్ గృహ కల్ప సూరారం కాలనీ నుండి బాలానగర్ రూట్ లో సోమవారం జీడిమెట్ల డిపోకు చెందిన నూతన బస్ ను మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంచేశారు. ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్సి, ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల కృషి తో జీడిమెట్ల డిపో ద్వారా ప్రత్యేకంగా ఒక బస్సు ప్రతి రోజు రాజీవ్ గృహకల్ప నుంచి వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సు ను వేయించడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల సంక్షేమ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు (ఎం) నేతాజీ యువజన మండలిసభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును ఆత్మకూరు (ఎం) నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు . ఎన్.వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఆర్డీఓ కార్యాలయం ముట్టడించిన ఏస్ఎఫ్ఐ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్సమెంట్ లు వెంటనే విడుదల చేయాలని వికారాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్డిఓ కార్యాలయం ముట్టడించి కార్యాలయ సిబ్బందికి మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 8,300 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని గత ప్రభుత్వం విద్యార్థులను మభ్యపెడుతూ స్కాలర్షిప్ ఫీజు రీయంబస్మెంట్ విడుదల చేయకపోగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చుకుంటూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబస్మెంట్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వనటువంటి పరిస్థితి ఉందని, వికారాబాద్ జిల్లా నుండి సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ ఇవ్వకుండా రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ ఫీజులు కట్టాలని విద్యార్థుల పై ఒత్తిడి చేస్తున్నారని దీని వల్ల ఎంతో మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక ఉన్నత విద్య అభ్యసించ లేక చదువుకు దూరం అవుతున్నారని అక్కడ ప్రభుత్వం, కళాశాల యాజమాన్యం మధ్యల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించి స్కాలర్షిప్ ఫీజు రియంబస్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, నగేష్, పవన్, అరవింద్, మధు, సిరియాల, టౌన్ ప్రెసిడెంట్ తేజ, సిద్దు, రెహన్, ప్రదీప్, బద్రీనాథ్, పాండురంగారెడ్డి, సిద్దు, శివ చైతన్య, జశ్వంత్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు సరికాదు

- రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది
- చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి



**చేవెళ్ల, అక్టోబర్28 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు పెట్టడం సరికాదని చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం అల్లావాడ గ్రామంలో దసరా పండుగ రోజున చిన్న గొడవను పెద్దగా చేసి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపిందని అన్నారు. అల్లవాడ గ్రామంలో 14 మంది పైన అనవసరంగా కేసులు పెట్టిరని, అందులో భాగంగానే కొందరిని సంగారెడ్డి జిల్లలోని కంది జైలు లో రేమండ్ లో ఉన్న బాధితులను పరామర్శించిన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎక్కడో ఒకచోట టిఆర్ఎస్ నాయకుల పైన కార్యకర్తల పైన కక్షపూరితంగానే దాడులు పెరుగుతున్నాయని అన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని, అలాగే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల,మండల అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్ శంకర్ పల్లి మండలాల బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వైస్ ఎంపీపీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో పార్క్‌ను ఏర్పాటు చెయ్యండి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** గాజులరామారం సర్కిల్ జగత్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగత్గిరిగుట్టలోని 348/1లొ ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని ప్రజవాని సందర్బంగా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి కి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగత్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని, అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని కోరారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా ఉన్న హెచ్ ఏం టి ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో సూచించారు. ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురికాకుండా చర్యలు చేపట్టి పార్కు కోసం వినియోగించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్ధులకు అవగాహన



**మహేశ్వరం ,అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ సూచనల మేరకు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వన్ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు పర్యవేక్షణలో నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు పేర్కొన్నారు. పోలీస్ సంస్కరణ వారోత్సవాలలో భాగంగా మహంకాళీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని విద్యా ర్థులకు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాల గురించి మరియు సిగ్నల్స్ గురించి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమా లతో పాటు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవా లని వివరించారు. అలాగే పిల్లలు కూడా చిన్నతనం నుండి ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కలిగి ప్రాణాలనుకాపాడుకుంటారని వివరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి జి .శంకర్ రాజు మహంకాళీ ట్రాఫిక్ ఎస్ఐ పి మహేష్, ఏఎస్ఐ శివ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ గ్రంథాలు... కీర్తి సంకేతాలు

### 35ఏళ్ళ విజయవాడ పుస్తక మహోత్సవం



అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యా యి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెప లాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జ పత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవు తాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపా లకు చావే లేదు కదా. భారతీ య సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భం గా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చే పుడు తెమ్మన్నాడు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వ్మాయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రాతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిష త్తులు, పురాణాలు, ప్రస్తానత్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సం తరించుకున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావ ని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడు లలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాల య భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈశతాబ్దపు విశాద ఘటన. ము ద్రణా యం త్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది.ఒకేసారి ఒక గ్రం థ వంద లాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజా స్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృం దాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచి పోలేని అనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన

## ఎస్సై మహమ్మద్ గౌస్

## సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్





**కొల్చారం అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మహమ్మద్ గౌస్ , సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ- సైన్సు- మూఢన మ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై గౌస్, ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి



శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థా లకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థు లకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తార సింగ్ , ప్రిన్సిపల్స్ పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం, అక్టోబర్ 28 ( నినాదం న్యూస్):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చిగిరింత దయసాగర్‌రెడ్డి కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమె ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్‌కట్ చేయించి తినిపించారు. మంత్రివర్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు



స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ఆత్మీయులు అభిమానులు స్నేహితులు హాజరై శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు వేడుకలు ఘనంగా జరిగాయి. భౌరంపేట్ గ్రామం, ఇందిరమ్మ కాలనీ యువకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





